GCG1-2-TE

# శిష్యులనుగా చేయుడి: యేసు ప్రతీ క్రైస్తవునికిచ్చిన పిలుపు- కార్యక్రమం 2.

**అనౌన్సర్:** దీనిలోని ముఖ్యమైన అంశం ఏమిటి?

యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పియన్స్, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు?

నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి?

దీనికి జవాబు చెప్పే అతిథి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు.

మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి?

ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. నేడొక చక్కని అంశాన్ని చర్చించబోతున్నాము. ముఖ్యంగా విదేశాల్లో, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా దేశాలలోంచి ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రేక్షకులను ఆహ్వానిస్తున్నాము. ఇటీవల తెహ్రాను, ఇరానులో నుండి కొందరు ప్రేక్షకులు నాతోటి మాట్లాడారు. హాంగ్ కాంగ్, సింగపూరు, ఇండియా నుండి కూడా మాట్లాడారు. ఇంగ్లాండు నుండి స్కాట్ లాండు నుండి, ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్లాండు నుండి కూడా పలువురు మాతోటి మాట్లాడారు. ఆతర్వాత ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రజలు మాట్లాడారు. నేను చెబుతున్నాను, ప్రజలారా, మీతో మాట్లాడేందుకు దేవుడీ వేదిక నిచ్చినందుకు సంతోషిస్తున్నాము. ఈనాటి ప్రసంగాంశంగా మేము ఎంపిక చేసిన విషయం. ఈ ప్రోగ్రాంను, నేడు చూస్తున్న రెండు వందల దేశాలలో ఉన్న ప్రజలందరికి కూడా వర్తిస్తుంది. యేసు క్రీస్తు ఇచిన ఈ ముఖ్యమైన ఆజ్ఞ ప్రతీ సంఘానికీ, ప్రతీ క్రైస్తవునికీ వ్యక్తిగతంగా వర్తిస్తుంది. దీని పేరు యేసు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞ. ఈ రోజు దీన్ని వివరించేందుకు దేశంలోని ముఖ్య బైబిలు ప్రసంగీకులలో ఒకరైన రబ్బీ గల్లటీ వచ్చారు. ఈయన దేవుని వాక్యం ఆధారంగా ఈ రోజంతా ఈ అంశాన్ని బోధించబోతున్నారు. ఇది మీకు ప్రోత్సాహానిస్తుంది. మిమ్మల్ని పైకి లేపుతుంది. యేసు క్రీస్తు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞలలోని వాగ్దానాలు మీకు తెలిసి ఉండక పోవచ్చు. దీనిలో దాగి ఉన్న అనేక అంశాలు మీకు గొప్ప ఆశ్చర్యానందాలను కలిగించగలవని నమ్ముతున్నాను. కనుక ఈయనను ఆహ్వానించాను. రబ్బీ, యేసు ఇచ్చిన ఈ ప్రధాన ఆజ్ఞ, ఆయన తన సేవా జీవితంలో పలికిన ఒక అద్భుతమైన మాటలో ప్రారంభమౌతుంది. అదేమిటి?

డా. రోబ్బి గల్లాటే: ఊ. మత్తయి 28:16-20లో క్రీస్తు మహా ఆజ్ఞ ఉంది. యేసు ఈ మాటలను చెప్పాడు, "పరలోక మందును, భూమి మీదను నాకు సర్వాధికారమియ్యబడినది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చెయ్యుడి".

ఇక్కడ ఒక ప్రశ్న ఉన్నది. జాస్, ఇన్నేళ్ళుగా దీన్ని మనమెలా వదిలేశాం? దీన్ని ఎలా వదిలి వేశాం? ఈ అంశాన్ని తెలుసుకోడానికి King James బైబిలు ఆరంభ అనువాదాన్ని పరిశీలించాను. ఎన్నో ఏళ్ళుగా మనం ఈ అనువాదాన్ని చదువుతున్నాం. ఈ ఆజ్ఞలోని గూడార్థాన్ని మనం గుర్తించలేకున్నాం. యేసు ఇచ్చిన మహా ఆజ్ఞలో, శిష్యులనుగా చేయుడి అనే మాట బోధించండి అని అనువదించబడింది. ఆరంభ King James అనువాదంలో వచనం ఇది. "కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి, కుమారా, పరిశుద్ధాత్మలలో బాప్తీస్మమిచ్చుచు. నేను మీకు ఏయే సంగతులను గైకొనవలెనని బోధించుడి". 'బోధించుడి' అనే మాట King James అనువాదంలో రెండుచోట్ల ఉపయోగించబడటం ఆసక్తికరంగా ఉన్నది. గ్రీకు బాషలోని 'MATHETEUO' అనే పదం తెలుగులో 'శిష్యుడు' అని అనువదించబడింది. 'సమస్త జనుల్ని శిష్యులనుగా చేయుడి'. దీని అర్థం బోధించడమే గాని అసలైన అర్థం శిష్యులను చేయడం తర్వాతి కాలంలో ఆ అనువాదాన్ని పండితులు సరిదిద్దారు. ఆ తర్వాత వచ్చిన అనువాదాలన్నిటిలో శిష్యులనుగా చేయుడని సరిగా వ్రాయబడి ఉన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ, ఊరకే బోధించడానికి, సువార్త సేవ చేయడానికి ప్రజలను శిష్యులనుగా చేయడానికి పెద్ద వ్యత్యాసమున్నది. ఆ సంగతులను ఇప్పుడు పరిశీలిద్దాం.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. దీన్ని రెండు భాగాలుగా విడదీస్తున్నాను. మొదటిది. ఇక్కడొక ముఖ్యాంశం ఉన్నది. మనం శిష్యుల్ని చేయడానికి ముందు మనమే స్వయంగా శిష్యులం కావాలి. తర్వాత రెండవ అంశమేమంటే, జాస్, శిష్యరికపు ప్రయాణంలో మనం ప్రజలను శిష్యులనుగా చెయ్యాలి. దీనికి ప్రత్యామ్నాయం లేదు. ఇదొక సూచన కాదు. దీనిని చేయవచ్చని చెయ్యడం కాదు. ఇది యేసు క్రీస్తు మనకు స్వయంగా ఇచ్చిన ఆజ్ఞ.

డా. జాన్ ఆంకర్ బర్గ్:   : సరే, మొదటి రెండు అంశాలను గురించి చెప్పండి, రబ్బీ.

డా. రోబ్బీ గల్లాటే:  ఊ, మనం శిష్యులను చేయాలంటే మనమే శిష్యులుగా మారాలి. బైబిలులో, క్రైస్తవుడు అనే పదం, క్రొత్త నిబంధనలో మూడు సార్లు వాడబడింది. వీటిలో రెండుసార్లు - అపోస్తలుల కార్యాలు 11లో మొదటి సారి దీన్ని చూస్తాం - ఈ పదం వ్యతిరేకార్ధములో వాడబడింది. ఇది వెక్కిరింత పాడమని ఒక బైబిలు నిఘంటువులో వ్రాయబడి ఉన్నది. మొదటి శతాబ్దంలో ఎవ్వరూ తమను తాము క్రైస్తవులమని చెప్పుకోవలసి వస్తుందని ఊహించి ఉండరు. ఈ పదం 'చిన్న క్రీస్తుగా' పరిగనించబడేది. ఐతే నేడు మనం ఆ పదాన్ని అనుకూల పదంగా వాడుతున్నాం. మొత్తం మూడు సార్లు క్రైస్తవుడనే పదం వాడబడింది. శిష్యుడనబడే పదం ఎన్ని సార్లు వాడబడిందో మీరు ఊహించి చెప్పండి.

డా. జాన్ ఆంకర్ బర్గ్:   : పలుమార్లు.

డా. రోబ్బీ గల్లాటే:  పలుమార్లు, 'శిష్యులు' అనే పదం క్రొత్త నిబంధనలో 269 సార్లు వాడబడింది. సువార్తలో మాత్రం, యేసు దీన్ని 238 సార్లు వాడాడు. కనుక, ఇక్కడ దీనిలో ప్రశ్న ఏమిటంటే - మనం క్రైస్తవులము గానా, శిష్యులంగానా, ఎలా ఉండాలని యేసు ఆశిస్తాడు? ఆయన మ,మనం శిష్యులముగా ఉండాలని కోరతాడు.

ఇక్కడ, శిష్యుడు అనే పదం చాలా ఆసక్తికరమైనది. ఈ పదాన్ని మీకు వివరించాలని ఆశిస్తున్నాను. శిష్యుడనగా నేర్చుకునేవాడు. ఒక గురువు వద్ద శిష్యరికం చేసి నేర్చుకునేవాడు. ఒక వ్యక్తి కొందరు వ్యక్తులను శిష్యులనుగా చేస్తూ ఉండవచ్చు. లేదా వారు మరో వ్యక్తి ద్వారా శిష్యులుగా చేయబడవచ్చు. ఈ పదాన్ని మనం సమాజంలో వింటుంటాం. వైద్య విద్యలో శిష్యరికం చేయడం వంటిదే ఇది. యువకుడైన డాక్టరు

అనుభవశాలియైన డాక్టరు వద్దకు వెళ్లి వైద్య వృత్తిలో తర్ఫీదు పొందుతాడు. కొళాయి మరమ్మత్తు కార్మికుడు అనుభవజ్ఞుడైన మరో వ్యక్తి వద్దకు వెళ్లి పని నేర్చుకుంటాడు. విద్యుచ్ఛక్తి పనివాడు మరొక వ్యక్తి క్రింద పని నేర్చుకుంటాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మనం శిష్యులుగా ఉండేందుకు కావలసిన ఇతర లక్షణాలను వివరించండి.

**డా. రోబ్బీ గల్లాటీ:** ఊ. శిష్యులకు ఉండవలసిన అనేక గుణలక్షణాలు బైబిలులో తెలుపబడినాయి. అందరూ వాటిని చదవాలని ప్రోత్సహిస్తున్నాను. ఇక్కడ మూడు లక్షణాలను తెలుపుతున్నాను. మొదటిది, శిష్యుడైన యోహానుకు క్రమశిక్షణ. పౌలు మొదటి తిమోతి 4లో చెప్పాడు, "అపవిత్రమైన ముసలమ్మ ముచ్చట్లను విసర్జించుము. భక్తి విషయంలో సాదకం చేసికొనుము". ఇక్కడ 'సాధకం' అనే పదం అద్భుతమైన పదం. గ్రీకు బైబిలులో ఇది 'GUMNAZO' అనే పదం. దీనిని తెలుగులో 'వ్యాయామశాల' అనవచ్చు, పౌలు, 'నీకు నీవే సాధకం చేసుకొమ్మని' తిమోతీకి చెబుతున్నాడు. ఈ పని చెయ్యాలని నీకు ఆజ్ఞ ఇవ్వబడినది. అంతేకాక నీవు ప్రతి దినం ఉత్సాహంగా ఈ పని చెయ్యాల్సి ఉన్నది.

మరొక సందర్భంలో లూకా 9:7 లో ముగ్గురు యేసు వద్దకు వచ్చారు. ఆ కథ మీకు తెలుసినదే. ఒకడు నిన్ను వెంబడిస్తాననగా యేసు, "ఇదిగో, నాకు తలవాల్చుటకైననూ స్థలము లేదు. నేను బాగా డబ్బున్న బోధకుడిని కాను. విలాసాల విమానాల్లో తిరగలేను, ఖరీదైన హోటళ్ళలో బసచేయలేను నాకు తలవాల్చేందుకు కూడా చోటులేదన్నాడు. రెండవ వాడు ఆయన వద్దకు వచ్చి". మొదట నా తండ్రిని పాతిపెట్టి నీతో వస్తానన్నాడు. యేసు, "వద్దు, దేవుని రాజ్యం అంతకన్నా ముఖ్యం. మృతులు తమ మృతుల్ని పాతిపెట్టుకొనీ", నీవు, నన్ను వెంబడించ మన్నాడు. తర్వాత చివరి వ్యక్తి, "యేసు, లేదు, ఇంటి వారితో తర్వాత చెప్పొచ్చు, నన్ను

వెంబడించ మన్నాడు". యేసు చెబుతున్న విషయం ఇది. శిష్యుడవ్వాలంటే, మనలో అంకితభావముండాలి. క్రమశిక్షణయే కాదు, అంకితభావం కాదు. మనం నిస్వార్థంగా ఉండాలి. చూడండి, లేఖనమ్లో అనేక చోట్ల, మీరు మీ స్వంత కుటుంబాన్ని పరిత్యజించాలి. సోదరుడిని పరిత్యజించాలి. సుఖభోగాల్ని పరిత్యజించాలి. నిన్ను నీవు పరిత్యజించుకుని నన్ను వెంబడించాలని యేసు చెప్పాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : కొందరు శిష్యరికానికి తగిన వెలను చెల్లించడానికి ఇష్టపడరు. వీరు, గతంలో కొందరు, దీని కోసం తమ ప్రాణాలనే అర్పించి వేల చెల్లించినట్లుగా, ఇప్పుడు అంత వేల అవసరం లేక పోయినా, అల్పమైన వేల చెల్లించడానికి కూడా వీరు ఇష్టపడరు. చెల్లించకుంటే ఏమౌతుందో గతవారం చూశాం. యేసు క్రీస్తు ఇలా చెబుతున్నాడు, "ఇటువంటి వారు పరలోకానికి వెళ్లినప్పుడు, వీరు నాకు తగినట్లుగా ఉండలేరు. వారికి ఆశీర్వాదాలు లభించవు, మీరు ఇక్కడ జీవిస్తున్నారు గాని, మీరు జీవాన్ని కోల్పోతున్నాడు, అనగా, మీరు ఎందుకు మరణించారు? అభివృద్ధి ఎందుకు లేదు? మీరు విశ్వాసంలో ఎదగటం లేదని ఎందుకు అనిపిస్తున్నది?" ఎందుకంటే యేసు మనకిచ్చిన మహా ఆజ్ఞను మీరు జీవితంలో ఏమాత్రం పాటించడంలేదు. పాటిస్తే మీకు గొప్ప సంతోషం లభించగలదు. మీరు దీని వలన దేవుని చిత్తంలోనికి వస్తారు.

డా. రోబ్బి గల్లాటే: ఉఊ. దీనిని వివరించబోతున్నాను. ఇది చాలా చక్కని అంశం. శిష్యుదనుగా నిరంతరం సత్యాల్ని నేర్చుకునే వాడు. కనుక, ఇక్కడ మీకొక ప్రశ్న. సేమినరీలో బైబిలు విద్యను అభ్యసించకుండా ఒక వ్యక్తి శిష్యునిగా సేవ చెయ్యగలడా? చెయ్యగలడనేదే జవాబు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : నిజమే.

డా. రోబ్బి గల్లాటే:   చెయ్యగలడు. దీనికి మరోవైపున్నది. శిష్యునిగా ఉండని వ్యక్తి, సేమినరీలో బైబిలు విద్యను అభ్యసించి మాస్టారు పట్టానో, Ph.D. పట్టానో సంపాదించి, చర్చిలో పాస్తారుగా సేవ చెయ్యెచ్చా? సేవ చెయ్యగలడు. దీనికి కారణం చెబుతున్నాను. వారు నేర్చుకోవడం ఆపివేశారు. వీరిలో అభివృద్ధి ఆగిపోయింది. యేసు క్రీస్తు ప్రభువుతో తమకున్న సంబంధాన్ని పెంచి పోషించుకోవడం వారు ఆపుచేశారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:   : రబ్బీ, సారా సరి చర్చీలో కేవలం 10 శాతం ప్రజలు మాత్రం సంఘపనులు చేస్తున్నారని, చర్చీలలోని పనులన్నిటినీ వారే చేస్తుండగా, మిగతా 90 శాతం ఊరకే ఆరాధనకు వచ్చి కూర్చుని పోతున్నారని గణాంకాలు తెలిపాయి. మనం ఈ విధంగా పనులు చెయ్యకూడదని క్రీస్తు మహా ఆజ్ఞ కచ్చితంగా తెలుపుతున్నది. సంఘ కాపరులే అన్ని పనులు చెయ్య కూడదు. వాళ్ళు ప్రతి ఆరాధనకు వెళ్లి నడిపించాల్సిన పనిలేదు, మరి, పాస్టర్లు చెయ్యాల్సిన పనులేమిటి? క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞకు లోబడటమనేది దీనికి ఏవిధంగా వర్తిస్తుంది?

డా. రోబ్బి గల్లాటే:   నిజమే, జాస్, సంఘకాపరి, చర్చి ఉద్యోగులు మాత్రమే సేవాపరిచర్య కార్యక్రమాలనన్నిటినీ చెయ్యాలని కొందరు తలుస్తున్నారు. విశ్వాసంలోకి వచ్చిన కొత్తలో నేను ఒక కథను విన్నాను. యువకుడైన ఒక పాస్టరు, అనుభవశాలియైన మరొక పాస్టరుకు ఫోన్ చేసి "మా చర్చి బాగా నడుస్తున్నది. మునుపటి కంటే ఇప్పుడు మా సంఘంలో ఎక్కువ మంది బాప్తీస్మం తీసుకుంటున్నారు. క్రీస్తును పలువురు రక్షకునిగా అంగీకరిస్తున్నారు. అనేకులు ఆరాధనలకు వస్తున్నారు. సండేస్కూలు అభివృద్ధి చెందుతున్నది. ఐతే మాకొక సమస్య ఉన్నదని చెప్పాడు". నేను మా సంఘంవైపు చూస్తే ఇతరుల జీవితాల్లోకి చొచ్చుకుని వెళ్లి పనిచేసే మనుషులు ఎవ్వరూ నాకు కనిపించడం లేదు. నా ప్రసంగాల టేపులను ఇతరులకు

అందించడం కంటే మించిన పని చేసే ప్రజలు కావాలి. చర్చి కార్యక్రమాల కూడికను నడపడం కంటే ఎక్కువ పనిచేసే మనిషి, సండే స్కూల్లో బోధించడం కంటే ఎక్కువ పనిచేసే వ్యక్తి కావాలి. మా చర్చిలో నాకు ఇటువంటి వ్యక్తులు కావాలి. ఇతరుల్ని క్రీస్తువద్దకు నడిపించే వ్యక్తులు కావాలి. ప్రజలను విశ్వాసమార్గంలో నడిపించి, ఆ విశ్వాసాన్ని ఇతరుల జీవితాల్లో ప్రతిఫలింపజేసే వ్యక్తులు కావాలి. మా సంఘంలో నాకు ఇలాంటి వాళ్ళు ఒక్కరు కూడా కనపడటం లేదు.

అపోస్తలుడైన పౌలు మూలంగా యేసు క్రీస్తు సంఘానికి ఇచ్చిన ఆజ్ఞలను మనం ఎఫెస్సీ 4:11-13 లో చూడగలం. పౌలు చెప్పిన మాటలను వినండి. 13 వచనంలో చెప్పాడు, "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు ఆయన కొందరిని అపోస్తలులుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను". కనుక పౌలు సంఘానికి ఈ విధమైన ఆజ్ఞనిస్తున్నాడు. పరిచారకులుగా, మీరు మీ జీవితాన్ని సంఘంలో ఉన్న ఇతర విశ్వాసుల జీవితాలలోకి పంపిణీ చేయగలగాలి.

పాస్టర్లు సంఘ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒక ఆరాధన నుండి మరొక ఆరాధనకు పరుగులెడుతూ సేవ చేస్తుంటారు. సంఘ సభ్యుల సంఖ్యను పెంచుకోడానికి ప్రయత్నించడం కాక ఆత్మ మార్గంలో ప్రజల్ని నడిపించడానికి ప్రయత్నించడం మంచిది. చూడండి, జాస్, మా సంఘంలో ప్రజలు ఆరాధనల్లో కూర్చున్నప్పుడు, ఒక మైలు పొడవు వరకు కూర్చుని ఆరాధిస్తారు, ప్రజలను లోతుగా పెంచాలనేది నా ఆశ. దేవుని చిత్తాన్ని ఆయన ఆశలను నేను తెలుసుకోవాలి. నా జేవితంలో ఆయన చిత్తాన్ని గ్రహించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇది నిజంగా ముఖ్యమైన అంశం. ఈ అంశాన్ని మరొక సారి నొక్కి చెబితే మంచిది. మరోసారి చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే: వివరంగా చెబుతున్నాను. శిష్యులను చెయ్యడం కేవలం పాస్టర్ల బాధ్యత మాత్రమే కాదు, విశ్వాసుల బాధ్యతకూడా. యేసు విశ్వాసులందరికీ ఈ ఆజ్ఞను ఇచ్చాడు, "వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి". బిల్ హైబెల్స్ 25 వేలమంది ప్రజలకు మించిన సంఘానికి పాస్టరు. సంఘంలోని ప్రజలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత తన పరిచర్యను గురించిన మేలుకొలుపు పిలుపు తెలిసిందని చెప్పాడు. సంఘంలోకి అనేక మందిని చేర్చుకున్నాడు గాని, ఎవరినీ శిష్యులనుగా చేయడం లేదనే సంగతి గుర్తించానన్నాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. ఇప్పుడు చిన్న విరామం తీసుకో బోతున్నాము. రబ్బీ మేము తిరిగి వచ్చిన తర్వాత, ప్రజల్ని శిష్యులనుగా ఎలా చెయ్యాలనేది వివరించండి. సరేనా? శిష్యుదనగా ఎవరనేది చర్చిస్తున్నాము. ఐతే మరో శిష్యుడ్ని ఎలా చెయ్యాలి? చూస్తూనే ఉండండి త్వరలో వచ్చేస్తాం.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది మేము మరలా వచ్చాం. ఇక్కడ రబ్బీ గల్లాటితో మాట్లాడుతున్నాం. ప్రతి క్రైస్తవుడు తప్పక చేయాలని యేసు క్రీస్తు ఆజ్ఞాపించిన విషయాన్ని గురించి ఈ కార్యక్రమంలో చర్చిస్తున్నాం. క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞలో ఇదొక భాగం. దీనిలోని అనేక అంశాల్ని గురించి మనం చర్చించాము. శిష్యులను చేయాలంటే. మొదట, మనమే శిష్యులంగా మారాలనే అంశాన్ని గురించి బోధించాము. ఇప్పుడు, రెండవ అంశంగా శిష్యులనుగా ఎలా చేయాలనే అంశాన్ని వివరించండి.

డా. రోబ్బి గల్లాటే: ఊ. మన క్రైస్తవ జీవితములో క్రమశిక్షణను ఎంతో జాగ్రత్తగా పాటించాలనే అంశాన్ని ఇప్పటి వరకు నేర్చుకున్నాం. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, రబ్బీ, శిష్యులను ఎలా చెయ్యాలి? శిష్యులను ఎందుకు చెయ్యాలి? దీనిని మూడు భాగాలుగా వివరించదలిచాను.

మొదటిది, యేసు ఈ ఆజ్ఞ ఇచ్చాడు. సందేహం లేదు. యేసు మీరు వెళ్లి ప్రజలను శిష్యులనుగా చేయమన్నాడు. ఆజ్ఞలోని ముఖ్యమైన అంశం కూడా ఇదే. అనేక సంవత్సరాలుగా మనం ఈ ఆజ్ఞను అపార్థం చేసుకుంటూ ఉన్నాము. వెల్లడమనేది ఒక ఆజ్ఞ అనుకుంటున్నాము. బోధించడం ఒక ఆజ్ఞ అనుకున్నాం. బాప్తీస్మం ఒక ఆజ్ఞ అనుకున్నాం. ఐతే ఇవన్నీ శిష్యులనుగా చేయ్యుడి అని యేసు ఇచ్చిన ఆజ్ఞలోని ముఖ్య భాగాలు. కనుక యేసు ఈ ఆజ్ఞను ఇచ్చాడు.

రెండవదిగా, దాన్ని రూపొందించాడు. యోహాను 17 దీన్ని "ప్రధాన యాజకుని ప్రార్థన" అన్నారు. యేసు సిలువ వెయ బడక ముందు, తండ్రి ఎదుట ఏకాంతంగా చేసిన ప్రార్థన ఇది. 'యేసు ఆకాశంవైపు కన్నులెత్తి చేసి దేవునితో నాలుగో వచనంలో చెప్పాడు, "చేయుటకు నాకిచ్చిన పనిని నెరవేర్చితిని". 'నెరవేర్చితిని'అనేమాట, శిలువపైన వేలాడుతూ, యేసు క్రీస్తు 'సామాప్తమైనది' అని చెప్పిన మాట ఒక్కటే'. పని ముగిసినదని చెప్పాడు. "నీవు నాకిచ్చిన పనిని నెరవేర్చితిని". కనుక, ఆయనకు దేవుడు ఏపనిని అప్పగించాడని మనం అడగాలి. ఐతే, పలువురు, ప్రజల పాపాల కొరకు సిలువపై మరణించడమే ఆ పని అని జవాబిస్తారు. ఇది నిజమే. సమస్య ఏమంటే, డి ఇంత వరకు జరగాలేదు. ఇది సిలువ శిక్షకు ముందు సంగతి, దేవుడాయన్ను అద్భుతాలు చేయ్యమన్నాడని కొందరంటారు. ఇది కూడా నిజమే. ఐతే ఈ భాగంలో కాదు. దేవుడు ఆయనను బోధించమన్నాడేమో అది కూడా నిజమే. ఐతే ఈ భాగంలో కాదు.

యోహాను 17 వ అధ్యాయం యొక్క సందర్భాన్ని పరిశీలించి చూడండి. దేవుడు, యేసుకు ఇచ్చిన మనుషుల్ని గురించి ఈ వాక్యభాగంలో 40 సార్లు చెప్పబడింది. యేసు, యోహాను 17:6లో ఈ అంశాన్ని బోధించాడు. లోకం నుండి నీవు నాకు అనుగ్రహించిన వారికి నీ నామాన్ని ప్రత్యేక్షపరచాను. వారు నీవారై యుండిరి, వారిని నాకిచ్చితివి, వారు వాక్యాన్ని గైకొని యున్నారు". గమనించారా? దేవా! చేయుటకు నీవు

నాకొక పనిని అప్పగించితివి నేను దానిని నెరవేర్చితిని. నా జీవాన్ని ఇతరులజీవితాల్లోకి, అపోస్తలుల జీవితాల్లోకి పంపడమే ఆ పని".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : రబ్బీ, అపోస్తలులు ఇలాగే జీవించారు. దాన్ని గురించి చెప్పండి.

**డా. రోబ్బి గల్లాటే:** సరే, అపోస్తలుల కార్యములు రెండులో, పెంతేకొస్తను గురించి పేతురు, ప్రజలు ఎదుట నిల్చుని బోధించినప్పుడు, మూడు వేలమంది యేసుక్రీస్తును అంగీకరించారు. మనం ఈ కాలంలో చెబుతున్న పనులకంటే వ్యత్యాసమైన పనిని వీరు చేశారు. కార్డుల పై ప్రజల వివరాలు వ్రాసుకోవడం కాదు. చర్చి ఆరాధనకు ఎందరు వచ్చారో గమనించడం కాదు. మూడువేల మంది ప్రజల్ని శిష్యులుగా ఎలా చెయ్యాలని వారు ఆలోచిస్తున్నారు. ఇది నిజంగా చాలా పెద్ద పని. కనుక అపోస్తలులు, అపోస్తలులకార్యముల గ్రంధంలో మాదిరికరంగా జీవించసాగరు. దీనికి మంచి ఉదాహరణ రెండవ తిమోతి 2:2.

దీనికి మంచి ఉదాహరణ రెండవ తిమోతి 2:2. ఇక్కడ అపోస్తలుడు పౌలు చెరసాలలో, వృద్ధాప్యంలో తిమోతికి ఈ ఉపదేశాలను ఇస్తున్నాడు. "నా కుమారుడా! క్రీస్తు యేసు నందున్న కృపచేత నీవు గొప్ప బలము తెచ్చుకొనుము. నీవు సాక్షుల ఎదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు, సామర్ధ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము". జాస్, ఈ వచనంలో నాలుగు తరాల శిష్యరికం కనబడుతుంది. పౌలు తిమోతికి బాధించాడు - ఒకటి నుండి రెండు - తిమోతి నమ్మకస్తులకు బోధించాడు - రెండునుంది మూడు - వారు ఇతరులకు బోధిస్తారు- మూడు నుండి నాలుగు. కనుక ఈ వచనంలో నాలుగు తరాల శిష్యరికాన్ని మనం చూడగలము.

జాన్, శిష్యులను చేయడమనే అంశంలో. ఈ వచనం తనను ఎంతగానో ప్రభావితం చేసిందనే సంగతిని బిల్లీ గ్రహం తెలియ జేశాడు. దీనిలో నుండి, కేవలం ప్రసంగాలు చేస్తే శిష్యులవుతారా అనే ప్రశ్న వస్తుంది. గతేడాది నేను Ph.D. రాశాను. Master Life స్థాపకుడు, రచయిత శిష్యులను చేయువాడైన ఏవ్రీ విల్లీస్ కు, నేను అప్పుడు ఒక ఈమెయిలు పంపించి కేవలం బోధించడం వలన శిష్యులను చేయగలమా అని ప్రశ్నించాను. ఆయన నా ప్రశ్నకు జవాబు నిచ్చాడు, "నిన్ను నిరాశ పరచ వలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. ఐతే, బోధించి శిష్యులను చేయగలను అని అనడం, శిశు సంరక్షణ కేంద్రానికి వెళ్లి శిశువులపై పాలను వెదజల్లి, ఆ బిడ్డలకు పాలు తాగించానని చెప్పడం వంటిది". బోధించడం సహాయకరమే కాని దానితో శిష్యులను చేయలేము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : నేటి సంఘాలలోని ప్రస్తుత పరిస్థితిని గురించి మన వద్ద కచ్చిత గణాంకాలు ఉన్నాయి.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. మనం దీన్ని వదిలేశాం. జాన్, మనం దీనిని ఎందుకు వదిలి వెశామంటే. సువార్త సేవ చేయడమే ముఖ్యమని మనం తలపోస్తున్నాము. మనం సువార్త సేవను చాలా బాగా చేస్తున్నాం. క్రీస్తు నంగీకరించమని ప్రజలను పిలుస్తున్నాం. ఏదైనా కార్డునిచ్చి సంతకం చేయమని చెబుతాం. ఐతే, ఆ తర్వాత ఏం చేస్తున్నామనేదే ఇక్కడ ప్రశ్న. సంగతులను వివరించి, నరకాన్ని తప్పించుకుని పరలోకం వెళ్ళాలంటే, యేసు క్రీస్తును అంగీకరించాలని చెబుతున్నాం. ఐతే వారు విశ్వాసపు గీతను దాటి స్వయంపోషకులుగా మారడానికి మనం ఏమాత్రం సహాయపడటం లేదు.

దీనిలో కొన్ని ఆశక్తికరమైన సంగతులు తెలిసాయి. T- Net ఇంటర్నేషనల్ అనే సంస్థకు చెందిన బాబ్ గిల్లియం 35 క్రైస్తవ సంఘ శాఖలకు చెందినా 4000 సంఘాల సభ్యులతో మాట్లాడి కొన్ని అంశాలను కనుగొన్నాడు. అతడేం చెప్పాడో వినండి. సంఘంలో 24 శాతం మంది తమ ప్రవర్తన ఎంతగానో దిగజారి పోతున్నదని చెప్పారని అతడు రాశాడు. ఆ తర్వాత సంఘస్తులలో 41 శాతం మంది తమలో ఎలాంటి ఆత్మీయ ఎదుగుదల లేదన్నారు. సంఘసభ్యులలో దాదాపు ముప్పాతిక భాగం తమలో ఎలాంటి ఆత్మీయత లేదన్నారు. ఇప్పుడు నేను ప్రశ్నిస్తున్నాను. క్రైస్తవుని జీవితం ఎదుగుదల లేకుండా ఉండాలా? విశ్వాసులు వెనక్కి జారిపోవాలా? ఎదుగుదల లేకుండా ఉన్నచోటనే ఉండాలా? ఉండకూడదు.

New Orleans Baptist Theological Seminary లోని దిన కేంద్ర సిబ్బంది 44 వేల దక్షిణ బాప్టిస్టు సంఘాలను 7 రకాల నిర్ణయ ప్రమాణాల మూలంగా పరిశీలించారు. పది దక్షిణ బాప్టిస్టు సంఘాలలో తొమ్మిదింట ఎదుగుదల లేదని, లేక వెనక్కి జారిపోతున్నాయని చెప్పారు. దీన్ని గురించి ఆలోచించండి. సంఘంలో ఎదుగుదల లేదు, వెనక్కి జారిపోతున్నాయి. పదింట తొమ్మిది సంఘాల్లో అభివృద్ధిలేదు. వెనక్కి జారిపోతున్నాయి ఎందుకనేదే ప్రశ్న. దీనికి కారణ మేమిటంటే, నేటి మన సంఘాలన్నీ అంకిత భావం లేని శిష్యులతోటి నింపబడి యున్నాయి. సంఘాల్లోని ప్రజలలో ఎంతో ఇష్టంగా బైబిలు చదివేవారున్నారు. ఎంతో భక్తిగా ప్రార్థించేవారున్నారు. పట్టుదలతో వాక్యాలను కంటత పెట్టాలని ఆశ. ఐతే ఎలా చెయ్యాలో తెలియదు. జీవితంలో ఎవ్వరూ వారి యొద్దకు వచ్చి వారి చెయ్యి పట్టుకుని వారిని శిష్యులనుగా చెయ్యడంలో సహాయ పడలేదు. జాస్, ఈ అంశం నేటి మన సంఘాలలోని ప్రజలకు ఎంతగానో అవసరమై యున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ పని ఎలా చెయ్యాలి రబ్బీ? ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. ఈపనెలా చెయ్యాలి?

డా. రోబ్బి గల్లాటే: ఎలా చెయ్యకూడదో చెబుతాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : సరే.

డా. రోబ్బి గల్లాటే: "మిమ్మల్ని నేను శిష్యునిగా చేయవచ్చునా?" అని మీరు నేరుగా వెళ్లి ఒక వ్యక్తిని అడగకూడదు. అలా చేస్తే మీ పని చెడిపోతుంది. వారి వ్యక్తిగత జీవితంలో వేలు పెట్టినట్లౌతుంది. అంతకంటే మెరుగైన మార్గ మున్నది. "మనం ఇద్దరం కలిసి బైబిలు చదువుదామా? వారంలో ఒకసారి కలుసుకుని ఇద్దరం బైబిలు వచనాల్ని కంఠత పెడదామా? శిష్యులను చేసే పనిలో మన అభివృద్ధిని తెలుసుకునేందుకు వారానికి ఒకసారి కలిసి చర్చిద్దామా?" శిష్యులను చేయడానికి నేను సవాలు చేయబడ్డాను. ఎందుకంటే నేను విశ్వాసంలోకి వచ్చిన ప్రారంభ దినాలలో Tim Lafleur David Platt నా జీవితంలోకి వచ్చారు. కొకైను, హెరైనులకు అలవాటుపడి, ఆ మత్తులోంచి ఇటీవలే బైటపడి విశ్వాస జీవితంలోకి వచ్చిన ఒక వ్యక్తిని వీరు కలుసుకున్నామని చెప్పారు. వీరిద్దరూ నా జీవితంలోకి వచ్చి నేను శిష్యునిగా మారడానికి సహాయపడ్డారు. నేను ఈ శిష్యరికం వలన ఎంతో ప్రభావితుడనై - ఇతరులను శిష్యులనుగా చేయడానికి మొత్తం జీవితాన్ని వెచ్చిస్తున్నాను. జాస్, ఇప్పుడు నాతో తొమ్మండుగురు ఉన్నారు. వారికి ఎలా ప్రార్ధించాలో ప్రతివారం నేను నేర్పిస్తున్నాను. అందరం జీవితంలో కలిసి నడుస్తున్నాము. ఒకరికొకరం లెక్క అప్పజెబుతాం. అందరం కలిసి విశ్వాస సిద్ధాంతాలను, వేదాంతాన్ని అధ్యయనం చేస్తున్నాం. అంతేకాక భార్యలను ఎలా ప్రేమించాలి, పిల్లలను ఎలా ప్రేమించాలి. అనే అంశాలను కూడా మేము జాగ్రత్తగా పరిశీలిస్తాం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : వారితో మీరు ఎంత కాలం గడుపుతున్నారు.

డా. రోబ్బి గల్లాటే: వారానికి ఒకటిన్నర గంట కలిసి గడుపుతాం. కలిసి కాఫీ తాగుతాం, కలిసి భోజనం చేస్తాం, కలిసి జీవిస్తుంటాం - మాది శిష్యరికపు జీవితము. ప్రజలకు బోధించే అంశాలను నిర్ణయిస్తాం. ఇది నిజంగా ఆసక్తికరమైన జీవితం. ప్రజలను శిష్యులుగా చేసే విధానంలో మీరు అందరినీ కలుసుకొని వారికి బొధించవలిసి వస్తుంది. మీరు దీన్ని సృష్టించలేరు. దీన్ని ఉత్పత్తి చేయలేరు. వారి జీవితంలోకి జీవాన్ని నింపే అవకాశాన్ని దేవుడు మీకు దయచేయగా ఈ పని జరిగిపోతుంది మీరు పనిచేస్తుండగా చిన్న పనులు వారి జీవితంలో పెద్ద వ్యత్యాసాన్ని కలిగిస్తాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది ప్రజలారా! ఈ కార్యక్రమంలో రాబోయే ప్రోగ్రాంలలో రబ్బీ, మనం ప్రజలను శిష్యలనుగా ఎలా చెయ్యాలనే అంశాన్ని గురించి మరింత లోతుగా చర్చిస్తారు. ఐతే ఈ కార్యక్రమాన్ని చూసిన ప్రజలు దేనిని తెలుసు కోవాలని మీరు కోరుతున్నారు?

డా. రోబ్బి గల్లాటే: జాస్, నా జీవితంలో కలిసిన కొందరు నాకు ఈ సంగతుల్ని బోధించి ఉండకపోతే, నాపైన సమయం వెచ్చించి ఉండకపోతే, నేను ఇక్కడికి వచ్చి యుండను. నేను ప్రజలను అడుగుతున్నాను, ఇతరుల జీవితాల్లో పెట్టుబడిపెట్టేందుకు మీరు ఏం చేస్తున్నారు? మీరు ఎంతమందిని కలిసి మాట్లాడుతున్నారు? ఇప్పుడు కొందరు, "పాస్టర్, ఇలాంటి మాటలని నేను మొదటి సారి వింటున్నాను" అని చెబుతున్నారు. అది పరవాలేదు. ఐతే, "శిష్యుల్లను చేసే పనిని ప్రారంభిస్తానని" మీరు ఈ రోజే మనసులో గట్టిగా తీర్మానించుకోవాలి. గుర్తించుకోండి, మీరు క్రమ శిక్షణలో ఉంటేనే గాని ఇతరులను శిష్యులనుగా చేయలేరు. పరలోకం వెళ్ళినప్పుడు, ఈ లోకంలో మనకెంత పెద్ద ఇల్లున్నదో, ఎన్ని ఖరీదైన కార్లున్నాయో అనే అంశాన్ని దేవుడు ఎంతమాత్రం పట్టించుకోడు. ఆయన ఒక ప్రశ్న అడుగుతాడు. నీవు ఎంత మంది మీద వ్యక్తిగతంగా

పెట్టుబడి పెట్టావు. నీవు ఈ లోకంలో శిష్యులనుగా చేశావా అని దేవుడు నిన్ను తప్పక అడుగుతాడనుకుంటాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. పదవీ విరమణ చేసిన కొందరు వ్యక్తులు ఈ కార్యక్రమాన్ని చూస్తున్నారు. మీరు స్నేహితులతో కలిసి పలుమార్లు ఫీ తాగుతారు. ఆ సమయంలో మీరు ప్రభువును గురించి చెప్పి శిష్యులను చేయవచ్చు. ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని అందరం కలిసి దేవుడ్ని వాక్యాన్ని అధ్యయనం చేద్దామని అడుగవచ్చు. మరికొందరు యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి పనిచేస్తున్నారు. అలాంటప్పుడు కొన్ని ప్రత్యేక సమయాల్లో మీరు ఆ విద్యార్థులతో మాట్లాడి వారిని శిష్యులుగా చేయగలరు. దీనిని గురించి తర్వాతి ప్రోగ్రాంలో వివరంగా చర్చిద్దాం.

దీని తర్వాతి కార్యక్రమంలో మనం చర్చించబోయే అంశం ఎమిటంటే, కొందరు ప్రజలు. లేదు, "నేను శిష్యునిగా ఉండడానికి ఒప్పుకోను" అని కచ్చితంగా చెబుతారు. సరే, వాక్యంలో సత్యమున్నది, వాక్యంలో ఉన్న ఈ సందేశం వారిని దేవునితో సంబంధంలోకి, నిత్య జీవంలోకి తీసుకుని వస్తుండగా, మేరు క్రీస్తు సందేశాన్ని వారితో పంచుకోరా? అంటే మేరు మీ సహోదరున్ని అధికంగా ద్వేషిస్తూ, అతడికి యేసు క్రీస్తు అద్భుత సువార్తను చెప్పడానికి ఇష్టపడటం లేదన్నమాట. దీనిని గురించి మన తర్వాతి ప్రోగ్రాంలో మరింత లోతుగా చర్చించుకుందాం. మీరు దీనిని తప్పకుండా చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**